TELANGANA RISING 2047

T-SAT


# టైమ్స్


E-Magazine from T-SAT NETWORK

నవంబర్ 2025

Vol. VII, Issue 48











JOB

టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



**TSAT.TV**
**NOVEMBER 2025**
Vol. VII, Issue 48
http:softnet.telangana.gov.in



ప్రకాశవంతమైన, పచ్చని భవిష్యత్తు వైపుకు మరలడానికి స్పృహతో కూడిన ఆహారం మేలైన ఓ మార్గం. హరితగృహ వాయువుల సృష్టికి, ప్రపంచ వనరులపై ఒత్తిడిని కలిగించే జంతు ఉత్పత్తుల వాడకాన్ని నియంత్రిస్తూ మొక్కల ఆధారిత ఆహారాన్ని స్వీకరించడం మేలు. పురాతనమైన శాఖాహార ఉద్యమం జంతు సంక్షేమం, మానవ ఆరోగ్యం, పర్యావరణం యొక్క పరస్పర సంబంధాల స్పృహను పెంచుతుంది. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం చేసిన ఒక అధ్యయనం ప్రకారం ప్రపంచం శాకాహారిగా మారితే 2050 నాటికి, 8 మిలియన్ల మానవ ప్రాణాలను కాపాడవచ్చుట. అలాగే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 2/3 వంతును తగ్గించడమే కాదు, $1.5 ట్రిలియన్ల వాతావరణ నష్టాలను ఆదా చేయగలమట. ఈ నేపథ్యంలో 1994 లో UK వేగన్ సొసైటీ మొదటిసారిగా నవంబరు 1న ప్రపంచ శాకాహార దినోత్సవాన్ని ప్రారంభించింది. ఈ సంవత్సరం "శాకాహార వాదాన్ని స్వీకరించండి, మార్పును ప్రేరేపించండి" అనే నినాదంతో అవగాహన కల్పిస్తోంది. ఈ సందర్భంగా కార్బన్ వనరుల వినియోగాన్ని తగ్గిస్తూ కరుణామయమైన, స్థిరమైన, న్యాయమైన ప్రపంచం వైపు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్దాం. సాంప్రదాయ నిబంధనలను సవాలు చేయడానికి ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తూ సుస్థిర ఆహార వ్యవస్థల పరివర్తనను ప్రోత్సహిద్దాం. . .

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*

- సమగ్ర శిక్ష: విలువల ప్రస్థానంలో "గౌరవం" పవిత్రమైనది
- ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షలు: టి-సాట్ అవగాహన పాఠాలు
- ఐబిపిఎస్: ఆఫీసర్స్ అండ్ క్లెరికల్ పరీక్షలపై అవగాహన
- ఆర్.ఆర్.బి గ్రూప్-డి పోటీ పరీక్షలు: టి-సాట్ శిక్షణ
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- లో కాస్ట్ మోడల్ మేకింగ్: ఫ్లూయిడ్ ప్రెజర్ అండ్ డెన్సిటీ
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: గాల్ బ్లాడర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?
- మనోమిత్ర: విద్యార్థుల్లో అకాడమిక్ స్ట్రెస్ – పరిష్కార మార్గాలు
- రైతుమిత్ర: కూరగాయల సాగులో మెళకువలు – సూచనలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసార చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు

## సమగ్ర శిక్షణ: విలువల ప్రస్థానంలో "గౌరవం" ప్రవిత్రమైనది




ప్రపంచంలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండ చేసే తల్లి ప్రేమ నిస్వార్ధమైనదని ఇస్కాన్ సంస్థ అధ్యక్షులు మహాశృంగ దాస అన్నారు. రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో విలువల విద్య శిక్షణలో భాగంగా తల్లిదండ్రులను గౌరవించడం అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని టి-సాట్ వేదికగా ప్రసారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహాశృంగ దాస మాట్లాడుతూ కృతజ్ఞత చూపడం ద్వారా తల్లిదండ్రులను గౌరవించడం పిల్లలు నేర్చుకోవాలని, తప్పనిసరిగా జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని పేర్కొన్నారు. గౌరవం అనేది మనం మనస్ఫూర్తిగా తెలియజేసే కృతజ్ఞతా భావం అని ఇస్కాన్ సంస్థ కోఆర్డినేటర్ సౌమ్య అన్నారు. తల్లిదండ్రులు చేసే అనేక త్యాగాలను గౌరవించడం మన ప్రధాన కర్తవ్యమని అన్నారు. మరో కోఆర్డినేటర్ శ్రీవాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల కలలని సాకారం చేయడానికి అవిరళ కృషి చేస్తారని, అటువంటి వారిని గౌరవించాల్సిన బాధ్యత పిల్లలదేనని అన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సైట్, ఉపాధ్యాయులు కల్పన మాట్లాడుతూ ప్రేమ, త్యాగం, సహనం తల్లి ద్వారా, క్రమశిక్షణ, బాధ్యత, ఆత్మవిస్వాసం తండ్రి ద్వారా అలవడతాయని, అటువంటి వారిని గౌరవించడం మన బాధ్యతని అన్నారు.

### IBPS

ఐబిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామీణ బ్యాంకులలో ఆఫీసర్స్ అండ్ క్లెరికల్ పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న గ్రామీణ...

Continued on page 02

### RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ జోన్ లో జరుగుతున్న గ్రూప్-డి ఉద్యోగ పోటీ పరీక్షలకు టి-సాట్ అవగాహన తరగతులను ప్రసారం...

Continued on page 03

### GENREAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పోటీ పరీక్షల కోసం ఔత్సహిక అభ్యర్థులు సన్నద్ధం అవడం సదా మామూలే. కాని ఆయా పరీక్షలలో వచ్చే సిలబస్ ఆధారంగా ప్రిపేర్...

Continued on page 05

### AROGYAMITHRA

మనం తినే ఆహారం లివర్ నుండి గాల్ బ్లాడర్ లోకి వెళ్ళి నిలువ ఉంటుందని, అది జీర్ణమయే సమయంలో ఏదైనా అంతరాయం కలిగితే అప్పుడు రాళ్ళు ఏర్పడుతాయని...

Continued on page 08

### RAITHUMITHRA

ఆధునిక కాలంలో కూరగాయల సాగు విధానం, ఆరోగ్యంగా ఉండాలంటే రోజు వారిగా కూరగాయలు ఎంత మోతాదులో తీసుకోవాలనే విషయాన్ని వ్యవసాయ...

Continued on page 10


SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## NMMS

| |
|---|
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Mathematical Operations (Part-2) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Physics - Coal And Petroleum \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Non Verbal Reasoning (Part-1) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Physics - Synthetic Fibres & Plastics \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Physics - Electric Conductivity of Liquids \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Non Verbal Reasoning (Part-1) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Rain And Rivers \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Clocks (Part-1) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Tanks and Ground Water \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Data Sufficiency (Part-1) \| T-SAT |

### ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షలు: టి–సాట్ అవగాహన పాఠాలు




మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ “ఎన్ఎమ్ఎమ్ఎస్” కోసం పోటీ పడుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులు జాతీయ ఉపకార వేతనం లభించేలా నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన శిక్షణా కార్యక్రమాలను టి–సాట్ ప్రసారం చేస్తున్నది. వంద ఎపిసోడ్స్ మ్యాథ్స్, సైన్స్ అండ్ సోషల్ సబ్జెక్టులలో పరీక్షలలో అడిగే ప్రశ్నలను ఆధారంగా చేసుకొని రూపొందించిన ఈ పాఠాలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయి. గతవారం ప్రసారమైన శిక్షణా తరగతులలో మ్యాథ్స్ సబ్జెక్టులో మ్యాథమెటికల్ ఆపరేషన్స్, నాన్ వెర్బల్ రీజనింగ్, క్లాక్స్, డేటా సఫిషియన్సీ వంటి పాఠాలను, ఫిజిక్స్ లో కోల్ అండ్ పెట్రోలియమ్, సింథటిక్ ఫైబర్స్ అండ్ ప్లాస్టిక్స్, ఎలక్ట్రిక్ కండక్టవిటీ ఆఫ్ లిక్విడ్స్, సోషల్ సబ్జెక్టులో రెయిన్ అండ్ రివర్స్, ట్యాంక్స్ అండ్ గ్రౌండ్ వాటర్ పాఠ్యాంశాలను నిపుణులు బోధించారు.

### ఐబిపిఎస్: ఆఫీసర్స్ అండ్ క్లెరికల్ ఉద్యోగాలపై అవగాహన




ఐబిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామీణ బ్యాంకులలో ఆఫీసర్స్ అండ్ క్లెరికల్ పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న గ్రామీణ బ్యాంకులలో ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న ఔత్సాహిక అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి–సాట్ గైడెన్స్ కార్యక్రమాలను అందిస్తోంది. నిపుణ ఛానల్ లో సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఏడు నుండి తొమ్మిది గంటల వరకు అవగాహన తరగతులు ప్రసారం అవుతున్నాయి. గత వారం ప్రసారమైన కార్యక్రమాలలో న్యూమెరికల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ లో వివిధ పాఠ్యాంశాలపై సమగ్ర విశ్లేషణ చేశారు నిపుణులు. అందులో ప్రధానంగా అల్జీబ్రా అనగా బీజ గనితం, పెర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్స్, టైమ్ అండ్ వర్క్ పాఠ్యాంశాలలో కొన్ని భాగాలను వివరించారు. ఇంకా రీజనింగ్ లో భాగంగా లెటర్ అండ్ రిలేటెడ్ లెటర్ సిరీస్, బ్లడ్ రిలేషన్స్, మిస్సింగ్ క్యారక్టర్స్, క్యాలండర్స్, అనాలజీ విత్ నాన్ వెర్బల్ పాఠాలు పోటీ పరీక్షల ఆధారంగా బోధింపబడ్డాయి.

## IBPS

| |
|---|
| IBPS Crash Course - Quantitative Aptitude - Algebra (Part-4) \| T-SAT |

“సాధించిన విజయం కన్నా దాని కోసం నిబద్ధతతో చేసే ప్రయత్నం చాలా గొప్పది” - గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

| |
|---|
| IBPS Crash Course - Reasoning Aptitude - Letter & Repeated Letter Series \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Algebra (Part-5) \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Dice & Venn Diagrams \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Permutations & Combinations \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Blood Relations \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Missing Characters \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time and Work (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time and Work (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Calendars \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time and Distance (Part-1) \| T-SAT |
| IBPS Crash Course-Reasoning Aptitude-Statements &Conclusion, Assumption, Arguments, Course of Action |

## చరిత్రలో ఈ రోజు–అక్టోబర్ 27

- ప్రపంచ ఆడియోవిజువల్ హెరిటేజ్ డే (యునెస్కో)
- ఐజాక్ మెరిట్ సింగర్ (కుట్టు మిషన్ రూపకర్త) జననం (1811)
- శ్రీలంక క్రికెట్ క్రీడాకారుడు కుమార సంగక్కర పుట్టినరోజు (1977)
- భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ పుట్టినరోజు (1984)
- భారత దేశానికి చెందిన చదరంగ క్రీడాకారుడు దివ్యేందు బారువా పుట్టినరోజు (1966)

## ఆర్.ఆర్.బి గ్రూప్–డి పోటీ పరీక్షలు: టి–సాట్ అవగాహన క్లాసులు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ జోన్ లో జరుగుతున్న గ్రూప్–డి ఉద్యోగ పోటీ పరీక్షలకు టి–సాట్ అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతీ రోజు సాయంత్రం నిపుణ, ఉదయం విద్య ఛానళ్ళలో ప్రసారం అవుతున్న గత వారం తరగతులను పరిశీలిద్దాం. అంతర్జాతీయ సంబంధాలలో భాగంగా ఇండియా–మంగోలియా, యుఎఇ, ఇరాన్, ఇజ్రాయిల్, సౌదీ అరేబియా, జపాన్ మరియు ఇండియా–యుఎస్ఎ పాఠ్యాంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. వెర్బల్ రీజనింగ్ లో సిట్టింగ్ ఎరేంజ్మెంట్స్, క్లాక్స్, క్యాలండర్, మేథమెటికల్ ఆపరేషన్స్ పాఠ్యాంశాలను బోధించారు. పబ్లిక్ పాలసీలో భాగంగా వికేంద్రీకరణ అండ్ స్థానిక పాలన, ప్రభుత్వ విధానాల తయారీ, విధానాలు, అమలు–ఆచరణ, విధాన మూల్యాంకనం – ఫీడ్ బ్యాక్, సామాజిక పరిస్థితులు ప్రసారమయ్యాయి. మధ్యయుగ భారతదేశ చరిత్రలో భాగంగా ఇస్లామ్–అరబ్–తురుష్కుల దండయాత్రలు, ఢిల్లీ సుల్తానులు – బానిస వంశం, ఖిల్జీ వంశం, తుగ్లక్ వంశం మొదలైన పాఠ్యాంశాలను నిపుణులు సమగ్రంగా వివరించారు.

"ఆత్మ విశ్వాసం, నిగ్రహం, జ్ఞానం అనే మూడు అంశాలే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి" – రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB GROUP D - 2025

| |
|---|
| RRB Group D - International Relations - India - Asian Nations (India - UAE) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Clocks (గడియారాలు) (Part-1) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration)- వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన (పార్ట్-5) \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానుల యుగం-బానిస వంశం (పార్ట్-1) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Clocks (గడియారాలు) (Part-2) \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానుల యుగం-బానిస వంశం (పార్ట్-2) \| T-SAT |
| RRB Group D - International Relations - India - Asian Nations (India - Iran) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - ప్రభుత్వ విధానాల తయారీ, విధాన ప్రక్రియ \| T-SAT |
| RRB Group D - International Relations - India - Asian Nations (India - Israel) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Calendar (క్యాలెండర్) (Part-1) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - ప్రభుత్వ విధానం అమలు - ఆచరణ \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానుల యుగం- ఖిల్జీ వంశము \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Calendar (క్యాలెండర్) (Part-2) \| T-SAT |
| RRB Group D - International Relations - India - Asian Nations (Saudi Arabia, Japan, South Korea) |
| RRB Group D - Public Policy - విధాన మూల్యాంకనం - ఫీడ్ బ్యాక్ \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval India)-ఢిల్లీ సుల్తానులు - తుగ్లక్ వంశము (పార్ట్-1) |
| RRB Group D - 2025 \| Indian History (Medieval India)-ఢిల్లీ సుల్తానులు - తుగ్లక్ వంశము (పార్ట్-2) |
| RRB Group D - International Relations - Other Countries (India - USA) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Mathematical Operations \| T-SAT |
| RRB Group D - Public Policy - సామాజిక పరిస్థితులు \| T-SAT |
| RRB Group D - International Relations - India - Russia \|\| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Venn - Diagrams \| T-SAT |

"ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి" – లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| RRB Group D - General Awareness - Indian Economy - Plannings (ప్రణాళికలు) (Part-1) \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానులు - లోడి వంశము \| T-SAT |

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పోటీ పరీక్షల కోసం ఔత్సాహిక అభ్యర్థులు సన్నద్ధం అవడం సదా మామూలే. కాని ఆయా పరీక్షలలో వచ్చే సిలబస్ ఆధారంగా ప్రిపేర్ అవడం కోసం ఎన్నో మాధ్యమాల వైపు ఎదురు చూస్తుంటారు. వీటన్నింటికి చెక్ పెట్టి అందరికీ అందుబాటులో ఉండే విధంగా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన అన్ని సబ్జెక్టులపై శిక్షణా తరగతులను రూపొందించి ప్రసారం చేస్తోంది టి-సాట్ నెట్వర్క్. ప్రతీ రోజు నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం చేస్తున్న గత వారం కార్యక్రమాలను విశ్లేషిద్దాం. సైన్స్ అండ్ టెక్నాలజీ లో కెమిస్ట్రీ అంశంలో కెమికల్ బాండింగ్, కాన్సెప్ట్స్, క్లాసిఫికేషన్ ఆఫ్ ఎలిమెంట్స్, పీరియాడిక్ ప్రాపర్టీస్ మొదలైన పాఠాలను నిపుణులు వివరించారు. తెలంగాణ ఉద్యమంలో గిర్గ్లానిక్ కమిటీ నక్జలైట్ ఉద్యమం, ఉత్తర తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, భువనగిరి, సూర్యాపేట, వరంగల్ డిక్లరేషన్స్ పాఠ్యాంశాలను బోధించారు. తెలంగాణ జాగ్రఫీలో నదులు, శీతోష్ణస్థితి, మృత్తికలు, వణ్యమృగ సంరక్షణ వంటి పాఠాలు ప్రసారం అయ్యాయి. సోషల్ ఎక్స్క్లూజన్ లో భాగంగా కులం – వెలి బహిష్కరణ, మహిళలు, ఎన్ సి ఆర్ బి రిపోర్ట్ పాఠాలు ప్రసారం అయినాయి.

## GENERAL STUDIES

| |
|---|
| General Science - Chemistry - Chemical Bonding (రసాయన బంధం) (Part-2) \| GS for All CE \| T-SAT |
| Telangana Geography - తెలంగాణ నదులు (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-2) \| General Studies for All Competitive Exams |
| Telangana Movement - Girglani Committee \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Geography - తెలంగాణ నదులు (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-3) \| General Studies for All Competitive Exams |
| General Science - Chemistry - Chemical Bond - Concepts \| GS for All CE \| T-SAT |
| Telangana Movement - Naxalite Movement (నక్సలైట్ ఉద్యమం) \| General Studies for All CE |
| General Science - Chemistry - Classification of Elements (Part-1) \| GS for All CE \| T-SAT |
| Telangana Movement - Uttara Telanganalo Bhuswamya Vyatireka Poratalu \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ శీతోష్ణస్థితి \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - మహిళలు (పార్ట్-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Chemistry - Classification of Elements (Part-2) \| GS for All CE \| T-SAT |
| Social Exclusion - మహిళలు (పార్ట్-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"మంచి పని చేసేటప్పుడు ఎన్ని ఆటంకాలు వచ్చినా

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| Telangana Geography - తెలంగాణ మృత్తికలు \| General Studies for All CE \| T-SAT |
| Telangana Movement - వివక్షతలకు వ్యతిరేకంగా మేధో స్పందనలు, ఇతరులు \| General Studies for All CE |
| General Science - Chemistry-Periodic Properties \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - NCRB Report \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Geography - తెలంగాణ వన్య మృగ సంరక్షణ \| General Studies for All CE \| T-SAT |
| Telangana Movement - భువనగిరి సభ , సూర్యాపేట సభ, వరంగల్ డిక్లరేషన్ \| General Studies for All CE |
| General Science - Chemistry - Hybridisation \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - ట్రాన్స్ జెండర్ సమస్యలు \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Telangana Rashtra Samithi Erpatu \| General Studies for All CE \| T-SAT |
| Telangana Geography - ఉనికి మరియు క్షేత్రియ అమరిక (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు–అక్టోబర్ 28

- అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవం (1892)
- జర్మనీకి చెందిన భాషావేత్త, బహుభాషాకోవిదుడు మాక్స్ ముల్లర్ మరణం (1900)
- స్వామీ వివేకానందుని శిష్యురాలు, పూర్వాశ్రమంలో మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్ అనే పేరుగల సిస్టర్ నివేదిత జననం (1867)
- జహంగీర్ 4 వ మొఘల్ రాజు మరణం (1627)
- అమెరికా లోని న్యూయార్క్ లో స్టేట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రోజు (1886)
- సుప్రసిద్ధ తెలుగు సినిమా నటీమణి సూర్యకాంతం జననం (1924)

### లో కాస్ట్ మోడల్ మేకింగ్: ఫ్లూయిడ్ ప్రెజర్ అండ్ డెన్సిటీ




ఎస్సీఈఆర్టీ, నవమ్, అగస్త్య సంస్థల ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ కార్యక్రమాలు టి-సాట్ వేదికగా ప్రతీ శుక్రవారం ప్రసారమవుతున్నాయి. అందులో భాగంగా ఈ వారం లో కాస్ట్ మోడల్ మేకింగ్ లో ఫ్లూయిడ్ ప్రెజర్ అండ్ డెన్సిటీ పై సమగ్ర విశ్లేషణ చేశారు అగస్త్య ఆర్గనైజేషన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి. మంజునాథ్. ఇందులో ప్రవళిక, వర్షిణీ విద్యార్థినులు పాల్గొని మంజునాథ్ చేసిన ప్రయోగాలను ప్రత్యక్షంగా చూసి నేర్చుకున్నారు. ముందుగా పేపర్ ను తీసుకుని తన చుట్టూ తాను తిరిగేలా ఓ ప్రయోగాన్ని చేసి చూపించారు. మరో ప్రయోగంలో గరాటు, టిటి బాల్ ను తీసుకొని గాలి పీడనం వలన జరిగే పరిణామాలను వివరించారు. గాలి పీడనం సూత్రం ఆధారంగానే విమానం ఎగరటం, దిగటం జరుగుతుందని వివరించారు.

"లక్ష్యం ఏర్పరుచుకోవడమే కాదు, దాన్ని తొందరగా చేరుకోవడానికి అవసరమైన వ్యూహమూ ముఖ్యమే" – అబ్దుల్ కలాం

All Rights Re-
Continuation...

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగాలు, ప్రవేశాల సమాచారం

## ఉద్యోగాలు :

- హెచ్ పీసీఎల్ ఎల్ ఎన్ జీ లిమిటెడ్ లో సీనియర్ ఆఫీసర్, మేనేజర్ పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రీజనల్ హెడ్, హెడ్, రిలేషన్ షిప్ మేనేజర్ తదితర పోస్టులు
- అకాడమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేషన్ రీసెర్చ్ లో అసిస్టెంట్ డైరెక్టర్, సీనియర్ మేనేజర్ తదితర పోస్టులు
- సికింద్రాబాద్ – దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ కోటాలో స్పోర్ట్స్ పర్సన్ పోస్టులు
- దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రైల్వే జోన్లలో నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీ (అండర్ గ్రాడ్యుయేట్) పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డ్ లో నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీ (అండర్ గ్రాడ్యుయేట్) పోస్టులు
- ఉద్యోగం: ఇండియన్ ఆర్మీలో టెక్నికల్ ఎంట్రీ స్కీమ్(జూలై–2026) పోస్టులు
- జంషెడ్ పూర్(జార్ఖండ్)లో సీఎస్ఐఆర్ – నేషనల్ మెటలార్జికల్ ల్యాబొరేటరీ – అప్రెంటిస్ పోస్టులు
- లక్నో – డా.రామ్ మనోహర్ లోహియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు
- భారత ప్రభుత్వ హోం మంత్రిత్వశాఖలో ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్–2/టెక్ పోస్టులు
- ఇండియన్ ఆర్మీలో టెక్నికల్ ఎంట్రీ స్కీమ్(జూలై–2026) పోస్టులు
- గోరఖ్ పూర్ – నార్త్ ఈస్టర్న్ రైల్వేలో అప్రెంటిస్ పోస్టులు
- యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ – నేషనల్ ఎలిజిబిలిటి టెస్ట్(నెట్)లో జేఆర్ఎఫ్, పీహెచ్ డీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

## ప్రవేశాలు:

- హైదరాబాద్ లో రచన జర్నలిజం కళాశాలలో రెగ్యులర్, దూరవిద్య పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు, మరిన్ని వివరాలకు 040–23261335, 995940797
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో మేనేజ్ మెంట్ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు కామన్ మేనేజ్ మెంట్ అడ్మిషన్ టెస్ట్ (సీమ్యాట్) ప్రకటన విడుదల.
- విశాఖపట్నం – ఆంధ్రా యూనివర్సిటీలో పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

"నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు" – అంబేడ్కర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 29

- ప్రపంచ స్ట్రోక్ డే (ప్రారంభం 2006 లో)
- టర్కీ గణతంత్ర దినోత్సవం (1923)
- ప్రపంచ సోరియాసిస్ రోజు
- ఒలింపిక్స్ లో పతకము సాధించిన భారతీయ (బాక్సింగ్) ఆటగాడు విజయేందర్ సింగ్ పుట్టినరోజు (1985)
- ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హేడెన్ పుట్టినరోజు (1971)

## ఆరోగ్యమిత్ర: గాల్ బ్లాడర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?



మనం తినే ఆహారం లివర్ నుండి గాల్ బ్లాడర్ లోకి వెళ్ళి నిలువ ఉంటుందని, అది జీర్ణమయే సమయంలో ఏదైనా అంతరాయం కలిగితే అప్పుడు రాళ్ళు ఏర్పడుతాయని గేస్ట్రోఎంటరాలజిస్ట్, డా. అంకిత్ విజయ్ అగర్వాల్ అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "గాల్ బ్లాడర్లో ఏర్పడిన రాళ్ళతో ప్రమాదమెంత" అనే అంశంపై డాక్టర్ అంకిత్ మాట్లాడుతూ 6 –8 సెంటీమీటర్ల వ్యాసార్ధం ఉన్న గాల్ బ్లాడర్ మన లివర్ కింద ఉండే ఒక అవయవంలో ఏర్పడిన రాళ్ళతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు. మహిళల్లో ఈ సమస్య ఎక్కువని పేర్కొన్నారు. ఇంకా గాల్ స్టోన్స్ ఉన్నప్పుడు కనిపించే లక్షణాలు, ప్రస్తుతం ఉన్న చికిత్సా పద్ధతులు, లాపరోస్కోపిక్ గాల్ బ్లాడర్ తొలగింపు ప్రక్రియ ఎంత సురక్షితమైనది, అలాగే సమర్ధవంతమైనదా? గాల్ బ్లాడర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పాటించాల్సిన జాగ్రత్తలు మొదలైన విషయాలపై డాక్టర్ విజయ్ అగర్వాల్ పలు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 30

- ఆర్య సమాజం స్థాపకుడైన స్వామి దయానంద సరస్వతి మరణం (1883)
- ప్రముఖ అణుశాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభా జననం (1909)
- అరవింద్ ఎన్. మఫత్లాల్ (ప్రముఖ పారిశ్రామికవేత్త) మరణం (2011)
- అంతర్జాతీయ ఆర్థోపెడిక్ నర్సుల దినోత్సవం
- రెడ్ క్రాస్ సంస్థ స్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ మరణం (1910)
- ఐక్యరాజ్యసమితి లో భారత్ సభ్యత్వం పొందింది (1945)
- చిత్రనిర్మాత, దర్శకుడు మరియు నటుడు వి. శాంతారామ్ మరణం (1990)
- ఆచార్య నరేంద్ర దేవ్ జన్మదినం (సోషల్ యాక్టివిస్ట్) – 1889

"మన బలాబలాల్ని గుర్తించగలగడంపైనే మన విజయాలు ఆధారపడి ఉంటాయి" - ఫ్రాంక్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 31

- భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరణం (1984)
- జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివాస్)
- కేంద్రం తెలుగు & కన్నడకు శాస్త్రీయ భాషా హోదాను కల్పించింది (2008)
- భారత దేశపు ఉక్కు మనిషి గా పేరుగాంచిన సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జననం (1875)
- పద్మభూషణ్ డాక్టర్ ఎ.ఎస్. రావు (శాస్త్రవేత్త) మరణం (2003)
- భారత టెస్ట్ క్రికెట్ జట్టు తొలి కెప్టెన్ సి.కె. నాయుడు జననం (1895)
- దక్షిణ భారత చలనచిత్రరంగంలో ప్రముఖ నేపథ్యగాయని ఎం. ఎల్. వసంతకుమారి మరణం (1990)
- మళయాళ చిత్ర రంగములో ప్రప్రథమ నేపథ్యగాయని పి. లీల మరణం (2005)
- భారతీయ సంగీతకారుడు. బాలీవుడ్ సంగీత దర్శకుడు ఎస్ డి బర్మన్ వర్ధంతి (1975)

## మనోమిత్ర: విద్యార్థుల్లో అకాడమిక్ స్ట్రెస్ – పరిష్కార మార్గాలు




ఆధునిక కాలంలో ఒత్తిడి ప్రభావం పిల్లల్లో విపరీతంగా పెరుగుతుందని, ఒత్తిడి పాఠశాల విద్యా స్థాయి నుండే ప్రారంభం అవుతుందని సైకియాట్రిస్ట్ డా. డి. పూజిత రెడ్డి తెలియజేశారు. మనోమిత్ర కార్యక్రమంలో “విద్యార్థుల్లో అకాడమిక్ స్ట్రెస్ – పరిష్కార మార్గాలు” అనే అంశంపై టి – సాట్ నెట్వర్క్ నిర్వహించిన కార్యక్రమంలో డా. డి. పూజిత రెడ్డి మాట్లాడుతూ సాధారణ, అకాడమిక్ ఒత్తిడుల మధ్య తేడా ఏంటో వివరించారు. పిల్లలు స్ట్రెస్ తో బాధపడుతున్నారని తల్లిదండ్రులు ఏ విధంగా గుర్తించాలో ఎలా నడుచుకోవాలో తెలిపారు. పోటీ పరీక్షలో, పరీక్ష సమయంలో పిల్లలపై స్ట్రెస్ ప్రభావం ఏ విధంగా ఉంటుందో ఎలా తగ్గించాలో తెలిపారు. అకాడమిక్ స్ట్రెస్ ఉన్న పిల్లల్లో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, యోగ చేయడం ద్వారా పొందే ప్రయోజనాలను వివరించారు.

“ప్రతిఫలం ఆశించకుండా చేసే మేలు సముద్రం కంటే గొప్పది” – మదర్ థెరెసా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు– నవంబర్

- దేవులపల్లి కృష్ణ శాస్త్రి (కవి) జన్మదినం (1897)
- కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ఏర్పాటైన రోజులు (1956)
- హర్యానా, పంజాబ్ రాష్ట్రాల ఏర్పాటైన రోజులు (1966)
- ఆల్ సెయింట్స్ డే
- ఛత్తీస్‌గడ్ రాష్ట్ర ఏర్పాటైన రోజు (2000)
- మైసూర్ రాష్ట్రం పేరు కర్ణాటకగా మార్చబడింది (1973)
- మోహన్ కుమారమంగళం జయంతి (స్వాతంత్ర్య సమరయోధుడు) – (1916)
- భారతదేశ క్రికెట్ క్రీడాకారుడు వి.వి.యెస్. లక్ష్మణ్ పుట్టినరోజు (1974)
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్ట మొదటి ముఖ్యమంత్రి గా నీలం సంజీవ రెడ్డి ప్రమాణ స్వీకారం (1956)

## రైతుమిత్ర: కూరగాయల సాగులో మెళకువలు – సూచనలు



ఆధునిక కాలంలో కూరగాయల సాగు విధానం, ఆరోగ్యంగా ఉండాలంటే రోజు వారిగా కూరగాయలు ఎంత మోతాదులో తీసుకోవాలనే విషయాన్ని వ్యవసాయ నిపుణులు డా. బి. వెంకట రాజ్‌కుమార్ తెలియజేశారు. ఈ వారం టి – సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని కూరగాయల సాగులో మెళకువలు అనే అంశంపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. అదేవిధంగా సాగుకు అనువైన నేల తయారీ, విత్తే దూరం, కూరగాయల సాగులో వచ్చే తెగుళ్లు, కీటకాల నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, సస్యరక్షణ, నీటి యాజమాన్యం పద్ధతులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే కూరగాయల నారు పెంపకంలో తగిన పద్ధతులను పాటించడం, సరైన రసాయన ఎరువులను ఎంచుకోవడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.

## చరిత్రలో ఈ రోజు– నవంబర్ 02

- భారతీయ విలేఖరి, రచయిత, మేధావి మరియు రాజకీయవేత్త అరుణ్ శౌరీ పుట్టినరోజు (1941)
- ఐర్లండుకు చెందిన ఒక ప్రముఖ రచయిత జార్జి బెర్నార్డ్ షా మరణం (1950)
- భారతీయ నటుడు, చలన చిత్ర నిర్మాత మరియు టెలివిజన్ వ్యాఖ్యాత షారుఖ్ ఖాన్ పుట్టినరోజు (1965)
- భారత రాజ్యాంగం యొక్క 42వ సవరణ ను లోక్‌సభ ఆమోదించింది (1976)
- రచయిత, తెలుగు సినిమా దర్శకుడు త్రిపురనేని గోపీచంద్ మరణం (1962)

"స్వేచ్ఛ విలువైనది. దాన్ని మితంగా, లెక్క ప్రకారం, అవసరమైనంత మేరకే వాడుకోవాలి" – లెనిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

నవంబర్ 03rd Rythumithra

04:00PM – 05:00PM

నవంబర్ 05th Saagu Chattalu

04:00PM – 05:00PM

నవంబర్ 06th MANO MITHRA

04:00PM – 05:00PM

నవంబర్ 07th Aarogya Mithra

04:00PM – 05:00PM

నవంబర్ 08th Vyavasayam

04:00PM – 05:00PM

నవంబర్ 09th Spoorthy

11:00AM – 12:00PM



"ఆత్మ విశ్వాసం, నిగ్రహం, జ్ఞానం అనే మూడు అంశాలే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి" – రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copy-

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| నవంబర్ 04th Horticulture 04:00PM – 05:00PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు<br>RRB GROUP-D 05:00PM – 05:30PM<br>05:30PM – 06:00PM 06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు IBPS/RRB<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>08:00PM – 09:00PM | నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు RRB GROUP-D 05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM 06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరక IBPS/RRB 07:00AM – 07:30AM<br>07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు SIET 10:00AM - 10:30AM<br>10:30AM - 11:00AM 12:30PM - 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM 04:10PM - 04:40PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు NMMS<br>11:00AM - 11:30AM 11:30AM - 12:00PM<br>నవంబర్ 09th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>నవంబర్ 09th MANOMITHRA 12:00PM – 01:00PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు DR. BROAU 01:00PM – 01:55PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు CURRENT AFFAIRS 03:10PM – 03:35PM<br>నవంబర్ 03 నుంచి నవంబర్ 09 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>నవంబర్ 03rd Spoorthy<br>07:00PM – 08:00PM |

T-SAT టైమ్స్ E-Magazine from T-SAT NETWORK

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET